
# చెప్పుకోండి చూద్దాం!


1. ఒక తరగతిలో కొంత మంది విద్యార్థులు తెలుగు పరీక్షకు హాజరైతే, వారిని ఉత్తీర్ణులైనవారు, కానివారు అని రెండు తరగతులుగా విభజించవచ్చు. అదే విద్యార్థులు తెలుగు, ఇంగ్లీషు పరీక్షలకు హాజరైతే, వారిని రెండిటిలో ఉత్తీర్ణులైన వారు, రెండిటిలో తప్పిన వారు, ఒక్క ఇంగ్లీషు గాని, ఒక్క తెలుగు గాని ఉత్తీర్ణులైన వారు అని నాలుగు తరగతులుగా విభజించవచ్చు. అదే తెలుగు, ఇంగ్లీషు, గణితము తీసుకుంటే మూడిటిలో ఏదో ఒకటి ఉత్తీర్ణులైనవారు(3), ఏ రెండయినా ఉత్తీర్ణులైన వారు (3), మూడింటిలో ఉత్తీర్ణులైన వారు (1), మూడింటిలోనూ తప్పినవారు (1) అని 8 తరగతులుగా విభజించవచ్చు. క్రింది పటము చూడండి. అయితే మొత్తం పది పరీక్షలను వ్రాసే వారిని ఎన్ని తరగతులుగా విభజించవచ్చు?




2. క్రింద నీయబడిన 6 సంఖ్యల గ.సా.భా (గరిష్ట సామాన్య భాజకము) కనుక్కోండి చూద్దాం! ఒక నిముషములోనే పూర్తి చెయ్యాలి సుమా!

| | |
|---|---|
| 975312468 | 127845693 |
| 719342685 | 478315269 |
| 395742861 | 842153697 |

3. ప్రక్క పటములోని గడులలో ఉన్న బాణపు గుర్తు దిశలను బట్టి ఖాళీ గడులను పూరించండి చూద్దాం!




4. క్రింది పటము (A) లో ఏ సమబాహు త్రిభుజములోని వృత్తముల వైశాల్యముల మొత్తం ఎక్కువ?

(1) త్రిభుజములో గీయబడిన పెద్ద అంతర్వృత్తము మరియు రెండు చిన్న వృత్తములు.


(2) మూడు సర్వసమానమైన పెద్ద వృత్తములు.

(3) ఒక పెద్ద వృత్తము, రెండు చిన్న వృత్తములు.

మొదటిదా? రెండవదా? మూడవదా?




పటము A



పటము B

5. పై పటము (B) లో ఏ వైశాల్యము ఎక్కువ? నల్ల రంగుతో ఉన్న ప్రదేశమా? గులాబి రంగు ప్రదేశమా? కనుక్కోండి చూద్దాం!

**సూచనలు:**

- మొదటి ప్రశ్నకు వెన్ చిత్రముల ద్వారా సూత్రమును రాబట్టండి.
- రెండవ ప్రశ్నకు త్వరిత గతిని సాధించే ప్రయత్నం చెయ్యండి. కారణాంక పద్ధతిగాని, భాగహార పద్ధతిగాని ఉపయోగిస్తే చాలా సమయము కావాలి.
- నాలుగు, ఐదు ప్రశ్నలకు వృత్త వైశాల్యము, చతురస్ర వైశాల్యము కనుగొనడానికి సూత్రములు క్రింద గమనించండి.

  చతురస్ర వైశాల్యము : $(\text{భుజము})^2$

  వృత్త వైశాల్యము : $\pi \times (\text{వ్యాసార్థము})^2$

  $\pi = 22/7$

సమాధానములు పంపుటకు ఆఖరు తేదీ మార్చి 15. మీ సమాధానములు తపాలా ఉత్తరము ద్వారా గాని, ఈ-మెయిలు ద్వారా గాని ఈ క్రింది చిరునామాకు పంపవచ్చు.

Mailing Address: **Editor, Sanghamitra, 12450 Lyric Ct. Saint Louis, MO 63146.**
**e-mail : susri@sanghamitra.org**